


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,2 నవంబర్ 2025
8 పేజీలు


## పోలవరం నిర్వాసితులకు
# రూ.1000 కోట్లు పంపిణీ







- వేలేరుపాడులో పండుగ వాతావరణం
- 2026 డిసెంబర్ కల్లా ఫేజ్ -1 నిర్వాసితులందరికీ పరిహారం
- పరిహారం పంపిణీ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్రజలవనరులశాఖమంత్రి నిమ్మల రామా నాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణంలోజరిగిన సభలో రూ. 1000 కోట్లు నిర్వాసితులకు మంత్రి పంపిణీ చేశారు. ఇందుకు సంబందించిన మెగాచెక్‌ను నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు.నిర్వాసితులకు భూసేకరణ ,పునరావాసం పరిహారం నగదును బ్యాంకు ఖాతాలలో జమ చేసే కార్యక్రమం పూర్తి చేశారు.ప్రధాని నరేంద్రమోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామా నాయుడు మాట్లాడారు.చారిత్రక పోలవరం ప్రాజెక్టు కు సంబంధించి త్యాగధనులైన నిర్వాసితులందరికీ పరిహారం అందించడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు కొండంత అండగా నిలిచిన పవన్‌కళ్యాణ్,వీరికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతునిచ్చిన ప్రధాన మంత్రి మోదికిమనమంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని పిలుపు నిచ్చారు.నాడు నేడు కూడా చంద్రన్న హయాంలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందని రామానాయుడు

- తరువాయి 2లో..



## రాజకీయాల్లో డబ్బే ప్రధానం కాదని నిరూపించిన
# ‘పైడికొండల’

- మాజీ మంత్రి మాణిక్యాలరావు కాంస్య విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి వర్మ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :**కీర్తిశేషులుదేవాదాయ ధర్మాదాయశాఖ మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు 65వ జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం ఎస్వీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన మాణిక్యాలరావు కాంస్యవిగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ప్రభుత్వ

- తరువాయి 2లో..

## ఏలూరు ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఇసాల్మన్ రాజుకు సిఎం ప్రశంసలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మొంతా తుఫాన్ సమయంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఏలూరు ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఇసాల్మన్ రాజు.



## తహసిల్దార్ లతీఫ్ ఫాషాకు సీఎం చంద్రబాబు ప్రశంస

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** మొంథాతుఫాన్ సహాయకచర్యల్లో ఉత్తమ సేవలందించిన ముదినేపల్లి తహసిల్దార్ ఎస్.కె లతీఫ్ ఫాషాకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుండి మెమెంటోతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉండవల్లి సీఎం క్యాంప్‌కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఈ ఉత్తమ ప్రశంసా అవార్డును తహసిల్దార్ అందుకోవడం పట్ల రెవెన్యూ సహచర సిబ్బంది అభినందనలు తెలిపారు.



## నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు గొప్పవరం





- సిఎం చంద్రబాబు ఒకేసారి పెంచడం చారిత్రాత్మక నిర్ణయం
- జిల్లాలో 2,60,036 మందికి రూ.113.72 కోట్లు పంపిణీ
- ఒక్క చాట్రాయి మండలంలోనే 8,305 మందికి రూ.3కోట్ల 52 లక్షల 60వేల

**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** చాట్రాయి మండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, మెయిన్ రోడ్డు,సాగర్‌బజార్లో శనివారం అవ్వ తాతలు, దివ్యాంగులు,వితంతువులు,తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్యవివరాలను, గ్రామ,కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర

- తరువాయి 2లో..

## భారీ సైబర్ క్రైమ్ గ్యాంగ్‌కు
# చెక్ పెట్టిన ఏలూరు జిల్లా పోలీసులు






**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్:**
దేశ వ్యాప్తంగా పలువురు నిందితుల అరెస్ట్ కేసును చేధించటంలో కీలకపాత్ర పోషించిన జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్,డీఎస్పీ శ్రావణ్ కుమార్ సహా పలువురు సిబ్బంది. శనివారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలు జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పి శ్రవణ్ కుమార్, ఈగల్ విభాగం ఐజి రవికృష్ణ వెల్లడించారు.

**- బహిర్గతం చేసిన అంతర్జాతీయ డిజిటల్ అరెస్ట్**

-ఏలూరు పోలీసులు బహిర్గతం చేసిన అంతర్జాతీయ ‘డిజిటల్ అరెస్ట్’ సైబర్

- తరువాయి 2లో..

# పోలవరం నిర్వాసితులకు రూ.1000 కోట్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

స్పష్టం చేశారు. అందులో భాగంగానే 2016లో రూ.700 కోట్ల రూపాయలు పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈ ఏడాది జనవరిలో 900 కోట్లు ఇచ్చిన సంగతి మీకు తెలుసు అన్నారు.ఇప్పుడు రెండోసారి 1000 కోట్లు మీ ఖాతాల్లో జమవుతున్నాయని వివరించారు.భవిష్యత్తులో కూడా నిర్వాసితులందరినీ కూటమి ప్రభుత్వం నిండు మనసుతో ఆదరిస్తుందన్నారు. మీకు అండగా నిలబడుతుందన్నారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారన్నారు. నిర్వాసితులందరినీ గాలికి వదిలేశారని అన్నారు.అన్యాయం చేసిన వైకాపా పార్టీని,జగన్మోహన్ రెడ్డిని రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం మీరు గుర్తు ఎరగాలన్నారు. నాడు జగన్ పాలనలో నిర్వాసితులు తమను తెలంగాణాలో కలిపేయమని రోడ్డెక్కి అందోళన చేసిన పరిస్దితిని మంత్రి గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఫేజ్ 1 కింద 41.15 మీటర్ల కాంటూరులో 2026 జూన్ నాటికి సహాయ,పునరావాసం,ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. పునరావాసం, కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.739 కోట్లతో ఇటీవలే టెండర్లు పూర్తయ్యాయని ప్రకటించారు. ప్రస్తుతం 75 నిర్వాసిత కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయన్నారు. సమాంతరంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.తొలిదశ ఆర్అండ్ఆర్ 2026 జూన్ లోపు పూర్తి చేస్తామని చెప్పారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు భూములను అందించిన ప్రతి ఒక్క నిర్వాసితుడికి కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తిచేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ప్రశాంతి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి,పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, రాష్ట్ర జలవనరుల శాఖ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,జెడ్పి సీఈఓ శ్రీహరి,బిజెపి రాష్ట్ర నాయకురాలు నిర్మల కిషోర్, ఎంపిపి లక్ష్మి దేవి, జెడ్పిటిసి రామలక్ష్మి, సర్పంచ్ వెంకటమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు ను వేలేరుపాడు నుండి సభాస్థలి వరకు గిరిజన సాంప్రదాయ నృత్యం ధింసా నృత్యం ఘనంగా స్వాగతం పలికారు.

# పెరుమాళ్ళస్తంభం శ్రీరామాలయం జీర్ణోద్ధారణ ఆలయ నిర్మాణం





భీమడోలు,మేజర్ న్యూస్ : 103ఏళ్ల చారిత్రక విశిష్టత కలిగిన భీమడోలు పెరుమాళ్ళస్తంభం శ్రీరామాలయం జీర్ణోద్ధారణ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 103ఏళ్ల స్వాతంత్ర్యం పూర్వం నిర్మించిన పెరుమాళ్ళస్తంభం శ్రీరామాలయంలో శ్రీసీతారామ స్వామి వారికి నిత్యదీపారాధన, పూజలు అందుకున్నారని సదరు శ్రీసీతారామ లక్ష్మణహనుమ విగ్రహాలను ఈరోజు విశేష పూజలు అనంతరం శాస్త్రోక్తంగా దేవాలయం వెలుపలకు తీసి సమీపంలో తాత్కాలిక ప్రదేశంలో ప్రతిష్టింపజేసి రామాలయం పునర్నిర్మాణము అయ్యేవరకు అక్కడే పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా వచ్చే దసరా సమయానికి స్థానిక ఎంపీ,ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు దేవాదాయశాఖ ముఖ్యంగా దాతలు, గ్రామస్థులు సహకార ంతో సుమారు 40లక్షల రూపాయలు వ్యయంతో శ్రీసీతారామస్వామి ఆలయం నిర్మించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# సుధాకర్ శర్మ,విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 30వ రోజు భిక్ష

కామవరపుకోట,మేజర్‌న్యూస్: స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మాలధారణ స్వాములకు జరుగుతున్న భిక్షలు శనివారంతో 30వ రోజుకు చేరుకున్నాయి. 30వ రోజు భిక్షను తునికిపాటి సత్యసుధాకర్ శర్మ, విజయలక్ష్మి దంపతులు తమ పెద్ద కుమారుడు తునికిపాటి సాయి శర్మ జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మయ్య విచ్చేసి స్వాముల వద్దన కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మయ్య అయ్యప్ప మాల అతి పవిత్రమైనదని.. స్వాములు నియమ నిష్టలతో స్వామి అనుగ్రహం పొందాలన్నారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, నందూరి ప్రభాకర్,



కానూరి సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ సైబర్ క్రైమ్ గ్యాంగ్‌కు చెక్ పెట్టిన ఏలూరు జిల్లా పోలీసులు

మొదటిపేజి తరువాయి

నేర ముఠా క్రైమ్ నంబర్: 220/2025 – ఎలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్,ఆంధ్రప్రదేశ్ ఏలూరు పోలీసులు ఒక అంతర్జాతీయ సైబర్ మోసం ముఠాను బహిర్గతం చేశారు. ఈ ముఠా ‘డిజిటల్ అరెస్ట్’ పేరిట భారతీయ పౌరులను మోసం చేస్తూ, చైనా ఆధ్వర్యంలోని నెట్‌వర్క్ ద్వారా డబ్బును విదేశాలకు తరలించే పెద్ద మానీ లాండరింగ్ రింగ్‌గా పనిచేస్తోందని తెలిపారు.

**– కేసు ప్రారంభం – బాధితురాలి మనోవేదన –**ఏలూరు చెందిన 66 ఏళ్ల మహిళకు “టెలికాం డిపార్ట్‌మెంట్ / పోలీస్ ఆఫీసర్” అని చెప్పుకుంటూ వీడియో కాల్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డు నేరంలో వాడబడిందని, “డిజిటల్ అరెస్ట్ వారెంట్” చూపిస్తూ భయపెట్టారు. 72 గంటలపాటు వీడియో కాల్‌లోనే ఆమెను కట్టడి చేసి, బంగారం పెట్టి, రుణాలు తీసుకుని,రూ.51.90 లక్షలు ‘వరిఫికేషన్’ పేరుతో ట్రాన్స్‌ఫర్ చేయించారు. బాధితురాలు చివరకు రాత్రి సమయంలో ఎస్పీ ఎలూరుకు సందేశం పంపడం ద్వారా ఈ నెట్‌వర్క్ బహిర్గతమైంది.

**– చట్టంలో ఎక్కడా డిజిటల్ అరెస్ట్ లేదు –** చట్టంలో ఎక్కడా డిజిటల్ అరెస్ట్ లేదని,ఎవరు నమ్మవద్దు. సైబర్ నేరాలకు గురికావద్దన్నారు.కొన్ని సిమ్‌లు ద్వారా వివో ఐపీ కాల్స్ ద్వారా నగదును కాంబోడియా కు తరలిస్తున్నారని గుర్తించామన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో డిజిటల్ అరెస్టులపై ఒక సెల్‌ని ఏర్పాటు చేసి విచారణలో ముందుకు వెళ్ళామన్నారు. దేశవ్యాప్తంగా అమాయకులను మ్యూల్ ఎకౌంట్లుగా మార్చుకుంటున్న సైబర్ నేరగాళ్ళు. బ్యాంకు సిబ్బందిని సైతం మేనేజ్ చేసి కేవైసీ పూర్తికాకుండా మ్యూల్ ఎకౌంట్స్ ప్రారంభిస్తున్నారు. గతంలో ఓటిపి ఫ్రాడ్ జరిగేది.ఇప్పుడు ఎపికె ఫ్రాడ్ జరుగుతుంది. గతంలో ఫోన్ చేసి ఓటిపి అడిగేవారూ,ఇప్పుడు ఆండ్రాయిడ్ ప్యాకేజింగ్ కిట్టు ఏపీకే ఫైల్స్‌ను ఫోన్‌కు వస్తుంది,తర్వాత యాప్ డౌన్లోడ్ చేయగానే మీరు ఎకౌంట్ నుంచి అమౌంట్ పోగొట్టుకుంటారు. అడ్వాన్స్ మోడల్ ఎపికె ఫైల్స్ ద్వారా ఫోన్ కాంటాక్ట్స్ నుంచి డేటా మొత్తం వాళ్ళ పరిధిలోకి వెళ్తుంది.మహారాష్ట్రకు చెందిన కానిస్టేబుల్,బ్యాంక్ మేనేజర్లు కూడా సైబర్ క్రైమ్‌లో భాగం అయ్యారు. దేశవ్యాప్తంగా ఏపీకే ఫైల్స్ ను తయారు చేయడం వాటిని సర్క్యులేట్ చేయడంతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న పూనం అనే కిలాడీ లేడీ,ఇటువంటి వారందరిపై జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన టీంలతో అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఎన్నో రాష్ట్రాల్లో తిరిగి ఈ కేసును చేదించడం జరిగిందని,మొదటగా బెంగళూరు,కర్ణాటకకు నగదు బదిలీ అయినట్టు తెలిసింది.ప్రతి రాష్ట్రంలో కూడా సైబర్ క్రైమ్ కు సంబంధించి ఒక హెడ్ ని ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా సైబర్ నేరాల విచారణపై పోలీస్ శాఖకు మరింత సమన్వయం ఏర్పడిందన్నారు. బీహార్ గోవా సహా పలు రాష్ట్రాల్లో దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# రాజకీయాల్లో డబ్బే ప్రధానం కాదని నిరూపించిన ‘పైడికొండల’

మొదటిపేజి తరువాయి

విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల,ఇతర కార్మికుల సంఘ చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి తాడేపల్లిగూడెం అసెంబ్లీ ఇన్చార్జ్ ఈతకోట భీమశంకరరావు(తాతాజీ),రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి,బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవిగారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ కోలా ఆనంద్, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, నివాళులర్పించారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ పైడికొండల మాణిక్యాలరావు తో తనకున్న ఆత్మీయ కుటుంబ బాంధవ్యాలను అందం అనుబంధాల గురించి వివరించారు. మాణిక్యాలరావు 2014లో అసెంబ్లీకి పోటీ చేసి మంత్రి అయిన సందర్భంలో పొత్తు కారణంగా నీకు ఎన్నికలలో అవకాశం రాలేదని,తదుపరి మంచి అవకాశం వస్తుందని ఆయన అనేకసార్లు చెబుతూ ఉండేవారన్నారు. మాణిక్యాలరావుకు టికెట్ వచ్చినప్పుడు కొంతమంది ఏ విధంగా అల్లరి చేశారో ఈ ఎన్నికల్లో తణుకు ఎంపీ టికెట్ వచ్చినప్పుడు డబ్బు లేదని ఎలా గెలుస్తారు అంటూ కొందరు అల్లరి చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసే తమ విజయానికి కృషి చేశారని తెలిపారు. తమ విజయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కృషిని కొనియాడారు. సభాధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత స్వరూపాన్ని మార్చివేసి ఎంతో అభివృద్ధి చేసిన మహనీయుడు పైడికొండల మాణిక్యాలరావు అని నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో ఇక్కడ విమానాశ్రయం మంజూరు అయిందని వివరించారు. ఈ ప్రాంతానికి రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన పైడికొండల మాణిక్యాలరావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గతంలో వారి కుటుంబ సభ్యులు నాయకులు ప్రయత్నించిన అప్పటి ప్రభుత్వంలో సాధ్యం కాలేదు అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత పైడికొండల కుటుంబ సభ్యులు తనను కలిసినప్పుడు మాణిక్యాలరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపినట్టు చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఆయన బాటలోనే రాజకీయంగా తన వంతు సేవలందిస్తున్నారని ఆయన మరణం తీరని లోటని అన్నారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులు ఇతర కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా అసామాన్య స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మాణిక్యాల రావు అని కొనియాడారు. తాడేపలి గూడెంలో ఎన్ఐటి ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువ లేనిది అన్నారు.

## నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు గొప్పవరం

మొదటిపేజి తరువాయి

గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి, మంత్రికి ఘనస్వాగతం పలికాను. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి,మంత్రి ఘనంగానివాళులు అర్పించారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో 100 మందికి పైగా గొర్రెలు పెంపకం దారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున నాలుగు కోట్లు మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని,బ్యాంకు అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.బద్రు, యంపిడివో బి.ఏ.సత్యనారాయణ,వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ,వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మొంథా తుఫాను విపత్తులో నూజివీడు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు ఆయా మండలాల అధ్యక్షులను, గ్రామాల నాయకులను, అధికారులను అప్రమత్తం చేయడం. అన్ని మండలాల్లో స్వయంగా పర్యటించి, చెరువులను, నీట మునిగిన పంట పొలాలను,ఇళ్లను పరిశీలించి,ప్రజల కష్టాలను విని వారికి భరోసానిచ్చి అధికారులకు తగు సూచనలు చేస్తూ,మొంథా తుఫాను తీవ్రతను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో మంత్రి తనవంతు విశేష కృషి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం వరదల్లో నష్టపోయిన బాధితులకు కుటుంబానికి రూ. 3వేలు లేదా ఒక వ్యక్తికి 1000 చొప్పున వరద సాయాన్ని ప్రకటించిన నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు శనివారం ఆగిరిపల్లి మండల కేంద్రమైన ఆగిరిపల్లి, కొత్త ఈదర, సగ్గూరు గ్రామాలలో శనివారం తహసిల్దార్ పివిఎస్ ప్రసాద్, ఎంపీడీవో బి భార్గవి ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండల టిడిపి అధ్యక్షు,కార్యదర్శులు నక్కనబోయిన వేణు,కొల్లిపర సాంబశివరావు,మండల టిడిపి నాయకులు వరద బాధితులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదుపల్లి గోపాల్, ఎస్ఎస్ బాబు, నలజాల హరిబాబు, పామర్తి నరసింహారావు, మోర్ల నాగరాజు, ఎండూరు ప్రణీత్, ముల్లంగి శ్రావణ్ కుమార్, బెజవాడ శ్రీనివాసరావు, బెక్కం వెంకట శ్రీనివాసరరావు, ఈలప్రోలు శ్రీనివాసరావు,దొండపాటిఏసుపాదం,బెక్కం రాజగోపాల్, తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలి : న్యాయమూర్తి వాసంతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** డిసెంబర్ నెల13 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,కక్షిదారులకు తక్కువ సమయంలో సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. వాసంతి అన్నారు. శనివారం కోర్ట్ హాల్ నందు నరసాపురం, పాలకొల్లు కోర్టులకు సంబంధించిన పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటికే ఆయా పోలీసు స్టేషన్లు గుర్తించిన రాజీ పడతగిన కేసులను ప్రీ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయవలసినదిగా, అందుకు న్యాయవాదులు కూడా తమ వంతు సహకరించవలసినదిగా సూచించారు.

పోలీసు అధికారులు తమ సమయాన్ని వెచ్చించి ఆయా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీ చేయదగిన కేసులను గుర్తించి,ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా తమ వంతు కృషి చేయవలసినదిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో నరసాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. ప్రసాద్,నరసాపురం, పాలకొల్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు బి. యాదగిరి, కె.రజని కుమార్,నర్సాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. రాంబాబు, మొగల్తూరు,యలమంచిలి, నరసాపురం గ్రామీణ,పాలకొల్లు ,పోడూరు, ఆచంట,పెనుగొండ సబ్ ఇన్స్పెక్టర్ లు,కోర్ట్ లైజన్ ఎ.ఎస్.ఐ కె.సూర్య భాస్కర్ రావు ఆయా పోలీస్ స్టేషన్లకు చెందిన కోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఉప విద్యాధికారి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం పాలమూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ను నరసాపురం డివిజన్ ఉప విద్యాధికారి మురళి శ్రీనివాస్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు బోధన మాధ్యమాలను బోధన కృత్యాలను బోధన పద్ధతులను వాటిని పిల్లలకు బోధించే తీరును అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని కోరారు విద్యార్థులు ఆరోగ్య భద్రతలో భాగంగా విద్యార్థుల బరువు ఎత్తు ఆరోగ్య పరీక్షలు నులిపురుగులు మందులు పంపిణీ తదితర అంశాలను పుస్తకాల్లో నమోదు చేయాలని కోరారు. అలాగే రుచికరంగా శుచిగా మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు అందించి పోషకాహారాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 3న జరగవలసిన మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు సమ్మె వాయిదా



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 3 తేదీ నుండి మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా సమితి తెలిపింది. శనివారం స్థానిక స్ఫూర్తి భవనంలో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్,ఎఐ టియుసి జిల్లా నాయకులు పి.కిషోర్,సిపిఐ ఏలూరు నగర కార్యదర్శి యు.హేమ శంకర్ మాట్లాడుతూ ఈ నెల 3తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది సేవలు అవసర మైనందున యూనియన్ తలపెట్టిన రాష్ట్ర సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. సమ్మె వాయిదాను ఉద్యోగులు, కార్మికులంతా గమనించాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఐ నాయకులు వరప్రసాద్, ఇందిరా, హకీమ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దొడ్డికర్ల నాగబాబు, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో ప్రభుత్వ సహకారం ప్రశంసనీయం

**– మాజీ ఏఎంసి చైర్మన్ వైయస్ బాబులు**



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మోందా తుఫాను ప్రభావంతో వరిచేలకు భారీ నష్టం వాటిల్లింది. తుఫాను తరు వాత వెంటనే వ్యవసాయ శాఖ,సైంటిస్టులు ప్రతి చేసును పరిశీలి ంచి, నష్టాన్ని అంచనా వేశారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శనివారంవ్యవసాయ అధికారులు ఎర్రంశెట్టి వారి పొలెంలో డ్రోన్ సాంకేతికతతో పంట నష్టాన్ని నూటికి నూరు శాతం అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రం శెట్టి బాబులు పాల్గొని మాట్లాడుతూ, రైతుల కష్టకాలంలో ప్రభుత్వమిచ్చిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడి పి.వి.ఎన్.ఎస్.పీ ప్రసాద డ్రోన్ ఆపరేటర్ ఫిలిం అహ్మద్ పలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నీటి వినియోగం పై అవగాహన




**కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని ప్రతి ఒక్కరూ నీటిని తగినంతగా మాత్రమే వాడుతూ సద్వినియోగం చేసుకోవాలనీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి. శ్యాంప్రకాష్ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శనివా రం పరింపూడి గ్రామంలో గ్రామ నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం కళాశాల విద్యార్థులతో కల సి గ్రామ ప్రజలకు ఇంటింటా తిరుగుతూ నీటి వినియోగంపై అవగాహన కల్పించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాల్సి ందిగా భవిష్యత్తు అవసరాలకు నీటి నిల్వ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ర్యాలీ చేస్తూ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు ఇళ్ల పవన్ దుర్గా కుమార్, ఎం ప్రసాద్, వరలక్ష్మి, షారోన్ ఎలిజిబిత్,దుర్గ భవాని,దివ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజపురంలో వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేస్తున్న ప్యాకేజీ పై ప్రభుత్వం అత్యున్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. శనివారం రామానుజపురం గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిర్వాసితులకు అందజేస్తున్న నష్టపరిహారం గురించి కూటమి పెద్దలే స్వయంగా అవినీతి జరుగుతోందంటూ ఆరోపణలు చేయడం అనుమానాలకు తావినిస్తోందన్నారు. నిర్వాసితులైన ప్రజలకు నష్టపరిహారాన్ని అందజేయడంలో ఎనభై మందికి పైగా దళారులు రాజ్యమేలుతున్నారని ఇటీవల డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు ఆరోపించడాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. కాగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి కూటమి ప్రభుత్వం వెన్నులో వణుకు ప్రారంభమైందని, స్థానిక ఎన్నికల నాటికి సంతకాల సేకరణ కార్యక్రమం ఎటువైపు పోతుందోనటు ఆందోళన నెలకొంది అన్నారు. మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి గొడ్డటి నాగేశ్వరరావు, ఎంపీపీ గంజి మాల రామారావు, పార్టీ నాయకులు పసుపులేటి వెంకటేశ్వరరావు, కోనే నాగసూరి,తోట జయ బాబు, చిక్కాల దుర్గాప్రసాద్, ఎస్కే మస్తాన్, పసుపులేటి రాంబాబు, గంటా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే పాలన కోసం శక్తివంచన లేకుండా కృషి





## - ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి

**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రజల చెంతకే పాలన అనే సమున్నత లక్ష్యానికి మరింత ప్రాధాన్యతచేకూర్చేందుకు శక్తివంచన లేకుండా పాటుపడుతున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తూ, ప్రజల్లో భరోసా కల్పిస్తూ వస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పండుగ వాతావరణంలో కొనసాగింది. స్థానిక 46వ డివిజన్ పెన్షన్ లైన్ ఆర్చి వద్ద నుండి నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో అర్హులైన లబ్దిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే చంటి పెన్షన్ సొమ్ములను లబ్దిదారులకు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మరింత సమర్ధవంతమైన పాలన అందించే లక్ష్యంతోనే పెన్షన్ల పంపిణీ సమయంలో ఒక్కోనెల ఒక్కో డివిజన్‌లో పర్యటిస్తూ వస్తున్నామని చెప్పారు. దీనిద్వారా ప్రజల చెంతకు స్వయంగా వెళ్ళడంతో పాటూ సమస్యలపై స్వీయ అవగాహనకు ఈ పర్యటన ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు.ఇదేసమయంలో వైసిపి నాయకుల తీరు పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా జరుగుతోన్న కూటమి ప్రభుత్వ పాలనపై బురదజల్లి ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు వైసిపి నేతలు వక్రబుద్ధితో సిద్ధంగా ఉన్నారంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ మల్లెపు రాము, డివిజన్ ఇంచార్జ రామ్ లక్ష్మణ్ బ్రదర్స్, డివిజన్ సీనియర్ నాయకులు ఇసుకపల్లి తాతారావు,ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు, కమిషనర్ ఎ.భానుప్రతాప్,కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, డివిజన్ టిడిపి నాయకులు అబ్దుల్ జబ్బర్, అబ్దుల్ సర్దార్, సలీం, సమీర్ తదితర నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల ప్రారంభించిన విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : స్థానిక కొబ్బరి తోటలోని శంకర మఠం నిర్వాహకుడు వేమూరి రామం ఆధ్వర్యంలో వేద పాఠశాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గూడెంలో వేద పాఠశాల ప్రారంభించడం ఎంతో శుభకరమని అన్నారు.

వేద మంత్రోచ్చారణలతో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు.పాఠశాల నిర్వాహకుడు వేమూరి రామం మాట్లాడుతూ శృంగేరి మఠం సంప్రదాయాలను అనుసరిస్తూ తాడేపల్లిగూడెంలో శంకర మఠంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వేద పాఠశాల గురుకులంలో 8సంవత్సరాల వయసు బాలురను చేర్చుకుంటామని 12 సంవత్సరాల శిక్షణ ఇస్తామని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్,గరికపాటి బాపయ్య శర్మ, మండా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులతో అదనపు ఎస్పీ సమీక్ష






**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులతో విచారణలో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించారు. న్యాయ విచారణ ఉన్న కేసులు వేగవంతం చేయాలని కోర్టు మానిటరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో కోర్టు మానిటరింగ్ సభ్యులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించి, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ కోర్టు మానిటరింగ్ సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు.అదనపు ఎస్పీ అడ్మిన్ ఏలూరు,జంగారెడ్డి గూడెం, నూజివీడు,పోలవరం సబ్ డివిజన్‌లకు చెందిన కోర్టు మానిట రింగ్ సభ్యులతో మాట్లాడుతూ కేసులు విచారణ వేగవంతం చేయుటకు సూచనలు,సలహాలు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా లో కోర్టు మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసిన దగ్గర నుంచి ఇప్పటి వరకు మొత్తం 37 కేసులలో శిక్షలను విధించిన న్యాయ మూర్తులు.అందులో 17 జీవిత ఖైదీ శిక్షలు,3 కేసులలో 20 సంవత్సరాలు ముద్దాయిలకు శిక్షలు,8 కేసులలో 10 సంవత్సరా లు జైలు శిక్ష,3 కేసులలో ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, 5 కేసులలో మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 1 కేసులో నాలుగు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించిన న్యాయ మూర్తులు. వారు అదే స్పూర్తి తో సిబ్బంది పని చేయాలి అని అదనపు ఎస్పీ అడ్మిన్ తెలియ చేశారు. అధికారులు ప్రతి కోర్టులో న్యాయ విచారణలో ఉన్న కేసుల వివరాలను ఎప్పటి కప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు, డీ.సీ.ఆర్.బి సిబ్బంది,కోర్ట్ మానిటరింగ్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు శాఖలో ' ముత్యాల ' సేవలు అపూర్వం



పెనుగొండ,మేజర్ న్యూస్ : సుమారు 35 సంవత్సరాల రెండు నెలల కాలం పూర్వ ఆంధ్రాబ్యాంకు, ప్రస్తుత యూనియన్ బ్యాంకు లో హెడ్ క్యాషియర్ ముత్యాల సూర్య సత్యనారాయణ చేసిన సేవలు అపూర్వం అని పలువురు వక్తలు కొనియాడారు.శుక్రవారం రాత్రి స్థానిక రెడ్డి కల్యాణ మండపం హాల్లో ముత్యాల ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. సభకు బ్యాంకు సీనియర్ మేనేజర్ నార్కెడిమిల్లి సతీష్ అధ్యక్షత వహించారు. సభను ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ యన్.కే. నాగేశ్వరావు నడిపించారు. బ్యాంకు కు చెందిన రీజియన్ ప్రతినిధులు ఏలూరు, భీమవరం, పాలకొల్లు తదితర ప్రాంతాలనుండి వచ్చి, పాల్గొన్నారు. బ్యాంకు తరుపున, మిత్రులు తరుపున, వారి కుమారులు తరుపున అందించిన సన్మాన, అభినం దనల పత్రాలు సభను అలరించాయి.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు స్థానిక ప్రముఖులు ఉప్పునాపల్లి కాసులు,పడాల శ్రీనివాస రెడ్డి, గోవింద్, తాడి సాయిబాబా రెడ్డి, ఈశ్వర రెడ్డి, నాగేశ్వరరావు లతో పాటు బ్యాంకు ఖాతా దారులు, మిత్రులు, బంధువులు ముత్యాల దంపతులకు భారీగా అభినందన సత్కారం చేశారు. అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్పాదాయ వర్గాలవారికీ ఉచిత గ్యాస్ కనెక్షన్లు




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** గ్యాస్ కనెక్షన్ లేని అల్పాదాయ వర్గాలవారికీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.ఓ స్కీములో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి పివిన్వి ప్రసాద్,ఆగిరిపల్లి శ్రీ భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ కంపెనీ ప్రతినిధి పి.వి.శ్రీనివాసరావు సంయుక్తంగా శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గ్యాస్ కంపెనీలో స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, తెల్ల రేషన్ కార్డు కలిగియుండి ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేనివారు అల్పాదాయ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికి కావాల్సిన పత్రాలు తెల్ల రేషన్ కార్డు జిరాక్సు,రేషన్ కార్డు లోని అందరి ఆధార కార్డు జిరాక్స్ కాపీలు,రేషన్ కార్డు లోని పెద్ద మహిళా బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీ,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు స్వయంగా తీసుకొచ్చి గ్యాస్ కంపెనీలో బయోమెట్రిక్ ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఉద్యోగ విరమణ చేసిన నెగ్గిపూడి కార్యదర్శి వెంకటేశ్వర్లు సన్మనం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** : గ్రామ సౌభాగ్యం కోసం పంచాయతీ ల్లో అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. శుక్రవారం మండలం లోని నెగ్గిపూడి గ్రామ కార్యదర్శిగా పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన గుత్తికొండ వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమం జరిగింది.మూడు దశాబ్దాలకు మించి వివిధ పంచాయతీ ల్లో సేవలు అందించిన వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎం. వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లం బాల సాయి రెడ్డి, పంచాయతీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, కూటమి నాయకులు, మండలం లోని పలువురు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.తన ఉద్యోగ కాలంలో సహకరించిన అందరికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# బియ్యం బస్తా మోసి దివ్యాంగురాలుకు అందించిన విప్ నాయకర్





**మొగల్తూరు / నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్** : మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టాన్ని చవిచూసిన నరసాపురం నియోజకవర్గంలోని వేములదీవి ఈస్ట్,చిన్నమైనవానిలంక, వేములదీవి వెస్ట్, కె.పి.పాలెం సౌత్ గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను శనివారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిత్యవసరాలు తీసుకునేందుకు ఒక దివ్యంగురాలు వచ్చింది. ఆమెకు అందించే బియ్యం బస్తా మోసేవారు లేక ఇబ్బందు పడుతున్నారు.ఇది గమనించిన ప్రభుత్వ విప్ నాయకర్ 50కేజీల బియ్యం వస్తానుభుజాలపై వేసుకుని మోసారు. తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు వేట నిషేధం కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా బియ్యం,కందిపప్పు,పంచదార,వంటనూనె,ఉల్లిపాయలు, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనితెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు , ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, వలవల నాని, వాతాడి కనకరాజు, సిరిగినీడి రాజ్యలక్ష్మి,వాతాడి ఉమా,బందెల రవీంద్ర,కొల్లాటి గోపికృష్ణ, బల్ల హనుమంతు, దేసినీడి గంగాధర్, వట్టిప్రోలు సతీష్, తిరుమణి శ్రీరామ్ జనసేన టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 45.72 కాంటూరు గ్రామాలన్నీ 41.15 కాంటూరులో చేర్చాలి

### - మంత్రి నిమ్మల రామానాయుడికి వినతి



**వేలేరుపాడు ,మేజర్ న్యూస్** : పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న 45.72 కాంటూరు గ్రామాలన్నీ 41.15లో చేర్చి ఆర్ అండ్ ఆర్ చెల్లించాలని సిపిఐ ,సిపిఎం,సీపీఐ ప్రజా పంథా పార్టీ ల నాయకులు వేరు వేరు గా రాష్ట్ర జనవనరుల శాఖా మంత్రి డా నిమ్మల రామానాయుడు కు వినతి పత్రాలను అందజేశారు. శని వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోలవరం నిర్వాసితులకు వెయ్యి కోట్ల రూపాయల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిర్వాసితుల సమస్యలను మంత్రి దృష్టికి విన్నవించారు.కాంటూరు లెక్కలతో నిర్వాసితులకు అన్యాయం జరుగుతోందని,12 గ్రామాలను 45.72 కాంటూరులో చేర్చి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.వినతి పత్రాలను అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్, సిపిఎం డివిజన్ నాయకులు మడివి దుర్గారావు తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో తుపాను ప్రభావాన్ని అడ్డుకున్నాం

### - నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



**ఇరగవరం,మేజర్ న్యూస్** : ఇటీవల మొంథా తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.

తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇరగవరం మండలంలోని 250 కుటుంబాలకు పది కిలోల బియ్యంతోపాటు నిత్యావసరాలను శనివారం ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపిణీ చేసి మాట్లాడారు. మొంథా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలతోపాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. తుపాను కారణంగా తణుకు నియోజకవర్గంలో కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను విద్యుత్, ఫైర్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి శ్రేణులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన దేశం ఇన్చార్జి రామరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణంలోని 19వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, డా.శిరిగినిడి రాజ్యలక్ష్మి, 19వ వార్డు టిడిపి అధ్యక్షులు పావురాల దేశియ్య,కొల్లాటి శ్రీను,జక్కం దుర్గా నాగేశ్వరరావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ,జక్కం కాశీ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభయ గణపతి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారక తిరుమల, మేజర్ న్యూస్:** గ్రామంలో సంత మార్కెట్ పుట్ట వద్ద నూతనంగా ప్రతిష్టించబడిన అభయ గణపతి స్వామి వారి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్,జడ్పిటిసి శామ్యూల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ నాయకులు, ఇమ్మడి రత్నాజీ, చిలుకూరి ధర్మారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు బాబు, గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజి బాబు, గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు,మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మొగతడకల ఓం ప్రకాష్, గోరంట్ల చంద్రశేఖర్, తుంపాటి సత్యనారాయణ, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఆలయ దుర్ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ దిగ్భ్రాంతి



**ఏలూరు/ఢిల్లీ,మేజర్ న్యూస్** : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ఘోర విషాద ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న భారత ఎంపీల బృందం నార్వే పర్యటన కోసం ఈ ఉదయం ఢిల్లీ చేరుకున్న ఎంపీ కాశీబుగ్గ విషాద ఘటన తెలిసి, అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఇటీవలే ప్రారంభించబడిన ఈ ప్రైవేట్ దేవాలయంకు ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎవరూ ఊహించని విధంగా భక్తులు పెద్ద సంఖ్యలో రావడం, భక్తుల ఒత్తిడికి రైలింగ్ పడిపోవడం తోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోందన్నారు. కాశీబుగ్గ ఆలయ విషాద ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా విచారం వ్యక్తం చేశారని,ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ సత్వర సహాయ చర్యలు చేపట్టారన్నారు.

# మంత్రి రామానాయుడుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** :ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు శనివారం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఆహ్వానం మేరకు బర్రింకలపాడు లోని ఆయన నివాసానికి విచ్చేశారు.వారికి కూటమి నాయకులు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి శాల్వతో సత్కరించారు. అనంతరం అల్పాహార విందును చేశారు.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని ఈ ప్రాంతాన్ని సందర్శించడం తొలిసారి అని అటవీ ప్రాంతం పచ్చదనంతో ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా ఉన్నట్లు మంత్రి రామానాయుడు పేర్కొనడం విశేషం. నియోజకవర్గ అభివృద్ధి ఈ ప్రాంతంలో స్పష్టంగా కనిపిస్తుందని బాలరాజుకు కితాబిచ్చారు. తన నివాసానికి తొలిసారి వచ్చిన మంత్రి రామానాయుడు, శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, టిడిపి జిల్లా అధ్యక్షులు ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఇతర ప్రముఖులకు బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి,ఎంపిటీసీ నాలిశ్రీనివాస్,చిర్రిశ్రీనివాస్,పద్దం వెంకటకృష్ణ,బుడుపుట చిరంజీవి,తమ్మిన సాంబ,కోర్సదుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రంగా మారిన పారిజాత గిరి శ్రీ స్వామి వారి ఆలయం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం రెండోవ శనివారం గోకులు తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాలు వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈరోజు శ్రీ స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో వేకువ జామున నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన ప్రసాద గోష్టి అనంతరం భక్తులకి స్వామివారి విశేషామైన అలంకరణలో దర్శించారు ఉదయం 6 గంటల నుండి గిరిప్రదక్షిణ దర్శనం కు అయ్యప్ప స్వాములు భవానిలు గోవింద స్వాములు భక్తులు విశేష సంఖ్యలో శ్రీ స్వామివారి కంకణాధరణ తిరునామంతో శ్రీ ఏడుకొండలు గిరి ప్రదక్షిణ చేసి కొండపైకి కాలినడకన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకఅష్టోత్తరపూజలు జరిపించుకొని శ్రీ స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు అది సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ భక్తులకి ఉచిత ప్రసాదం ఉచిత క్యూ లైన్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసినారు అన్న ప్రసాద వితరణ దాతలుగా మన జంగారెడ్డిగూడెం చెందిన కె.అప్పలనాయుడు,ఆర్ సుబ్బారావు, జొన్నబాలరాజు,మార్బుల్ శ్రీను, సింగన సత్యనారాయణ,ఎం.సుబ్బారావు, చిరియాష్, అన్నదాతలుగా వ్యవరించారు,అక్కేటి వెంకట రామకృష్ణ, పద్మావతి (అక్కంపేట )ఎసి బహుకరణ,రాజ్ కో ఎలక్ట్రానిక్స్ అధినేత కర్పూరం నాగరాజు,ఉమలక్ష్మి ఫ్రిజ్ బహుకరణ ఈవోకి అందజేశారు. శ్రీ స్వామిఅన్నదాతలకు ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్,ఋషి కేష్ ఆచార్యులు, కుమారాచార్యులు రాఘవాచార్యులు శ్రీ స్వామి శేషా వస్త్రాలు శ్రీ స్వామి వారి ప్రసాదాలు వేద ఆశీస్సులతో సన్మానించారు. ఈరోజు శ్రీ స్వామివారి ఆలయం ఆదాయం పూజ టికెట్లు ద్వారా విరాళాల ద్వారా ప్రసాదాలు ద్వారా సుమారుగా రూ.2, లక్షల 79వేలు వచ్చినట్లు ఈవో తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలోఅభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు, కాకని శ్రీహరి రావు, రెడ్డి రంగ ప్రసాదు, కంది బాలకృష్ణారెడ్డి, ఇల్లా రామ్మోహన్రావు, వందనపు సాయి బాలపద్మ,అబ్బిన దత్తాత్రేయ, పరిమి సత్యనారాయణ, మహంకాళి రామ్మోహన్రావు, కర్పూరం నారాయణ రావు, దండు ధనరాజు, బూరుగుపల్లి రవీంద్ర, మొదలవారు పాల్గొన్నారు అన్ని ఆలయ ఈవో తెలిపారు.

## 8,9 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో రైతు సంఘం జిల్లా మహాసభలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా వాయిదా వేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను ఈనెల 8,9 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస చెప్పారు.

శనివారం జంగారెడ్డిగూడెం మండలంలోని మైసన్నగూడెంలో రైతు సంఘం మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 8వ తేదీన ఉదయం 9.30 గంటలకు రోటరీ క్లబ్ హాలులో ఈ మహాసభలు ప్రారంభమవుతాయన్నారు.

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి రైతు ప్రతినిధులు మహాసభలో పాల్గొంటారని వివరించారు.జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు మాట్లాడుతూ రైతు సంఘం నిరంతరం రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

## వైసీపీ ఇంచార్జ్ విజయరాజుకు నేతల పరామర్శ



**ఏలూరు/కామవరపుకోట,మేజర్‌న్యూస్:** తమిళనాడులోని కోయంబత్తూర్లో ఇటీవల సర్జరీ చేయించుకుని స్వగృహానికి వచ్చిన చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ కంభం విజయరాజును కామవరపు కోట, జంగారెడ్డిగూడెం వైసీపీ నాయకులు శనివారం పరామర్శించారు. ఏలూరులోని విజయరాజు స్వగృహంలో విజయరాజును పరామర్శించిన వారిలో పార్టీ సీనియర్ నేత, మచిలీపట్నం పార్లమెంట్ జిల్లా పరిశీలకులు జెట్టి గురునాథరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, పోతన జ్ఞాని, కామవరపుకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ గుర్రాల రవి,సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, బీసీ నాయకులు కానూరి రామయ్య తదితరులు ఉన్నారు.

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో వివిధ వార్డుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం శరవేగంగా సచివాలయ సిబ్బంది ఉదయం 6 నుండి లబ్ధిదారుల ఇంటి వద్దనే అందిస్తున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ వలన ఆర్థికంగా ఇబ్బందులు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పాలన సాగుతుందని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకంలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం,జంగారెడ్డిగూడెం పట్టణంలో ప్రతి వార్డులో గల కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు వారి ఇళ్ల దగ్గరే పింఛన్లు పంపిణీ చేశారు.

నిస్సహాయుల జీవితాలకు నిండైన భరోసా అందించడమే లక్ష్యంగా సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్ కుమార్,బొబ్బర రాజుపాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్,గెడా సుబ్రహ్మణ్యం,సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** గ్రామంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం ఉదయం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్ దారులకు పింఛన్లను అందజేశారు.ప్రతినెల 1వ తేదీన క్రమం తప్పకుండా పింఛన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెంకు కొత్త కరెంట్ లైన్



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కామవరపుకోట పంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి మంచినీటి సౌకర్యం కోసం 24 గంటల కరెంట్ లైన్ వేసేందుకు టీడీపీ నాయకులు,అధికారులు పరిశీలన చేశారు. కొమ్ముగూడెం గ్రామానికి మంచినీటి కోసం 24 గంటల కంటక్టర్, పోల్స్ వేసేందుకు గుర్రాల చెరువు పక్కన లైన్ వేసేందుకు లైన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, మాజీ ఉప సర్పంచ్ నెక్కలపు సూర్య నారాయణ రావు, ఏడీఈ మురళీ కృష్ణ, మల్లెల్లి కాంతారావు, ఐద్రి, ఏశయ్య, ప్రసాద్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

### విజయ మిల్క్ డైరీ నిర్వాహకుడి అదృశ్యంపై కేసు నమోదు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం మార్టేరు శివారు శివరావుపేటకు చెందిన విజయ మిల్క్ డైరీ నిర్వాహకుడు గౌరీ ఆనంద రెడ్డి నిన్న మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పెనుమంట్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పెనుమంట్ర ఎస్సై స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఏపీ 37 సీఎం 13 83 నెంబర్ గల బైక్‌పై మంచిలి గ్రామం వైపు వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజ్ లో నిక్షిప్తమైందని తెలిపారు. ఆనంద రెడ్డి మానసిక పరిస్థితి బాగోలేదని దీంతోనే ఇంటి నుండి వెళ్లి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు తెలిపారు ఆచూకీ తెలిసినవారు పెనుమంట్ర పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై స్వామి కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి రూ.10వేలు చొప్పున జరిమానాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారుపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.డిఎస్పి రవిచంద్ర,ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు సిబ్బందితో కలిసి పట్టణంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 11 మందిపై కేసు నమోదు చేశారు.

ఈ11 మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం ఒక 1 లక్ష 10వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు వాహనదారులకుగట్టి హెచ్చరికలు జారీ చేస్తూ,తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు .ప్రమాదాలను నివారించి, సురక్షితమైన ప్రయాణానికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు ప్రజలను కోరారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్‌న్యూస** : పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.దెందులూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం తెల్లవారుజాము నుంచే ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ పాల్గొని పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. పెదవేగి మండలంలోని దుగ్గిరాల గ్రామంలో,అలాగే పెదపాడు మండలంలోని కలపర్రు, ఏపూరు, అప్పన్న వీడు గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ ప్రతినెల మొదటి తారీకునే దెందులూరు నియోజకవర్గంలోని పింఛన్ లబ్ధిదారులందరికీ కూడా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 35,571 మంది సామాజిక పింఛన్ లబ్ధిదారులు ఉండగా వారి నిమిత్తం రూ. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన 15 కోట్ల 81లక్షల 99వేల 500 రూపాయలను (రూ.15,81 ,99,500 ) నెల మొదటి తారీకు నే పింఛన్ లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# కూటమి - వైసిపి నాయకుల మధ్య మాటల యుద్ధం



**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కైకలూరు, కోరుకొల్లు రోడ్డులోని వాటర్ ట్యాంక్ వద్ద నిరసన చేపట్టారు. గత కొన్ని నెలలుగా వేతనాలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోయేమని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమస్యను అర్థం చేసుకొని తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు పరిస్థితిని చక్కదిద్ది విధులకు హాజరు కావాల్సిందిగా కోరారు. దీనితో అక్కడికి చేరుకున్న వైసిపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు వారి వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యను తెలుసుకుని కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రజలందరూ ఇబ్బందికి గురవుతున్నారని సమస్య తీవ్రతను అర్థం చేసుకొని వేతనాలు చెల్లించాలన్నారు. దీనితో వైసిపి కూటమి నాయకుల మధ్య మాట మాట పెరిగి కొద్దిసేపు ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న కైకలూరు పోలీసులు అక్కడికి చేరుకునేసరికి ఇరువర్గాలు ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు ఈరోజుకి వెంటాడుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సమస్యను పరిష్కరించాలని వచ్చారా.. లేక పెద్దది చేయాలని వచ్చారా .వారి అనుచరులు మాపై దాడి చేసేలా వ్యవహరించటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్లు,పంట కాలువలు, డ్రైన్లు అభివృద్ధి చేశారని అన్నారు.

# సినీ గాయకుడు రాజుకు నివాళులర్పించిన ఆర్డీఓ దాసిరాజు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టవరం గ్రామానికి చెందిన ప్రముఖ సినీ గాయకుడు గోగులమండ రాజు శుక్రవారం ఉదయం హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం స్వగ్రామం చిట్టవరంలో అంత్యక్రియలు నిర్వహించారు. రాజు మృతదేహాన్ని చూసేందుకు పరిసర ప్రాంత గ్రామాల నుండి అభిమానులు, కళాకారులు, స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నారు.

నరసాపురం ఆర్డీవో దాసిరాజు రాజు గృహం వద్దకు వచ్చి భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, వైసీపీ జిల్లా వైసీపీ జిల్లాఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కాకిలేటి ఆనంద్ కుమార్,దళిత నాయకులు ఏలూరు కుమార్ రత్నం,గూటం జయబాబు,పెమ్మాడి సుధాకర్,కొల్లి శామ్యూల్, రేవు ప్రభు దాస్, పెదపాటి ప్రసాద్ తదితరులు రాజు భౌతిక గాయానికి నివాళులర్పించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**– టిడిపి మహిళా నేత టిడిపి మహిళా నేత గొల్లు దుర్గాదేవి**

**నూజివీడు, మేజర్ న్యూస్** : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు,మాజీ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి చెప్పారు. మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆదేశాలమేరకు నూజివీడు పట్టణం 32 వార్డులో రజక పేట, కొప్పుల వెలంపేట,గణేష్ నగర్,వార్డు చివర అన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమము దుర్గాదేవి ఆధ్వర్యంలో ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో శనివారం జరిగింది. సచివాలయం సిబ్బంది సహాయంతో వితంతువులకు, ఒంటరి మహిళలకు, వయోవృద్ధులకు, దివ్యాంగులకు వార్డు ఇంచార్జ్ గొల్లు దుర్గాదేవి వార్డ్ ప్రధాన కార్యదర్శి దుబ్బిరెడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వాక కార్యదర్శి దుబ్బిరెడ్డి నాగేంద్రరావు, మెంబర్లు సిరికి కార్తీక్, రెడ్డి అనిల్ కుమార్, లేలా గోపాల్ రావులు భరోసా పింఛన్ లను అందజేశారు. ఈ సందర్భంగా గొల్లు దుర్గాదేవి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల సంక్షేమం కోసంప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులు జీవించడానికి భద్రతను,ధైర్యాన్ని పెంచింది అని అన్నారు.సచివాలయం అడ్మిన్ జయకుమార్, రెవిన్యూ అధికారులు దయామని,జాస్మిన్, మురళి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆమె సచివాలయ సిబ్బందితో వివిధ సంక్షేమ పథకాలను పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కైకలూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కైకలూరు పట్టణంలో 9.10.11. వార్డులలో" ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి జె ఎస్ మాలాద్రి మాట్లాడుతూ దేశంలో మరెక్కడ లేని విధంగా భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోతే నెల తిరిగేలోపే భార్యకు ఆ పెన్షన్ ని కంటిన్యూ చేయటం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. కైకలూరు మండల 5.క్లస్టర్ ఇంచార్జ్ పోలవరపు లక్ష్మీరాణి,మాజీ ఎంపీటీసీ మెడికల్ షాప్‌కృష్ణ,రాధాకృష్ణ,ఎండి జానీ, మంచికంటి శ్రీనివాస్ ,చెక్క పూర్ణ , అద్దేపల్లి బ్రహ్మాజీ, పడమట వాసు, రామస్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచండి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఎస్సీ 2025, ప్రభుత్వ నూతన ఉపాధ్యాయులు 29 మంది ఎమ్మెల్యేని కలిశారు.

ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శుభాకాంక్షలు తెలిపి పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెంచాలని నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి శనివారం తన కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నియామకాలు చేపట్టిందని, ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగటం లేదని ఈ విషయం గురించి ఆలోచించాలని కోరారు. ఆయా గ్రామ సర్పంచులు, పెద్దలు అందరితో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులకు విశ్వాసం కల్పించాలని ఆయన సూచించారు.ఎంఈఓ లు హనుమ, జ్యోతి, ఉప విద్యాశాఖ అధికారి, కేఎస్ రామాంజ నేయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు బ్రహ్మం, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘలతో ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి



**పెడవేగి,మేజర్ న్యూస్** : ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి పెదవేగి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలను సందర్శించి తనను ఎమ్మెల్సీగా గెలిపించినందులకై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రత్యక్షంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలో కృతజ్ఞత పర్యటనయాత్ర చేశారు.

ఈ కార్యక్రమంలో పెదవేగి మండల శాఖ అధ్యక్షుడు తేరా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి వెంకటరమణ,ఆర్థిక కార్యదర్శి మేక లక్ష్మీనారాయణ,జిల్లా కౌన్సిలర్ మరీదు లక్ష్మణరావు, యుటిఎఫ్ సీనియర్ త్రినాథ్, రవిరాజు, భాష,శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, వేమూరి రాజేంద్ర, ఆడ మల్లి నాగార్జున,మట్ట యేసు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమదనగోపాల స్వామి వారి
# దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం





**అత్తిలి,మేజర్‌న్యూస్ :** అత్తిలి మండలంలోని బల్లిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీమదనగోపాల స్వామి వారి దేవస్థానమునకు నూతనంగా నియామకము కాబడిన ధర్మకర్తల మండలి సభ్యులచే దేవదాయ ధర్మదాయ శాఖ,తణుకు తనిఖీదారు వారు ధర్మకర్తల మండలి సభ్యులు గారపాటి వెంకటసుబ్బారావు,ఆకుల వెంకటేశ్వరరావు, తిరుపతి రత్నాకర రావు, కొల్లి సంతోషం,పెద్దింటి శ్రీనివాసాచార్యులు,దాసం ఆదినారాయణ ,మీసాల రత్నకుమారి,గుమ్ములూరి రాధ,పెచ్చెట్టి సత్యవతి, దేవభక్తుల కమలమ్మ,పెద్దింటి సత్యనారాయణా చార్యులు (ఎక్స్ అఫీషిఓ) మెంబరుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులలో ఒకరైన గారపాటి వెంకట సుబ్బారావుని ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమునకు ముత్యాల నాగేశ్వరరావు గారపాటి ధనరాజు,బల్లిపాడు సొసైటీ అధ్యక్షులు విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ (సత్తిబాబు), ఎంపిటిసి ప్రగడ నాగేశ్వరరావు, హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్‌ప్రగడ శ్రీనివాసు,బల్లిపాడు గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లోకనాథ శ్రీనివాసరావు తెలియజేశారు.

## కస్తూరిబా బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :**కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నతశిఖరాలు చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యార్థినిలకు ఉద్బోధించారు.వేలేరుపాడులో కస్తూరిబా బాలికా విద్యాలయంను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,విద్యార్థినిలకుబోధనా విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. చదువును కష్టంతో కాక ఇష్టంతో చదివితే విజ్ఞానాన్ని మరింత పెంచుకు పోవచ్చన్నారు.ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాదించేందుకు



ఇష్టంతో కష్టపడి చదవాలని పాఠశాల స్థాయిలోనే ఉన్నతలక్ష్యాలను నిర్దేశించుకోవాలని ,వాటిని సాదిం చేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలన్నారు.కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# భీమవరంలో బోటు షికార్




**– బివి రాజు వీరమ్మ పార్క్ నందు ఏర్పాటు**

**– పెద్దలకు, పిల్లలకు బోటు షికారుతో ఆహ్లాదం**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు బివి రాజు వీరమ్మ పార్కులో బోటు షికారుని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా భీమవరం పట్టణంలోని బీవీ రాజు వీరమ్మ పార్క్ నందు బోటు షికారును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భవ్య భీమవరం పేరిట ఇప్పటికే పట్టణంలో పలు పార్కులు,కూడళ్ళు అభివృద్ధి, ఫౌంటెన్స్, స్వాగత ద్వారాలు ఏర్పాటు, డివైడర్స్‌కు అందమైన పెయింటింగ్స్, పాత బస్టాండ్ లో నూతన టెర్మినల్ నిర్మాణం, పట్నంలో పలు బస్టాపులు నిర్మాణం, ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు తదితర ఎన్నో కార్యక్రమాలను పలువురు దాతల సహకారంతో చేపట్టి భీమవరం సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ వంటి పట్నాలలో మాత్రమే ఉన్న బోట్ షికార్ ను బివి రాజు ఫౌండేషన్ సహకారంతో నేడు బివి రాజు పార్క్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, పట్టణ ప్రజలు ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు.పట్టణ ప్రజలకు ఇది ఒక ఆట విడుపులా ఉంటుందన్నారు. భీమవరం పట్టణంలో పిల్లలు,పెద్దలు సెలవు రోజుల్లో ఆనందంగా గడపడానికి ఆహ్లాదకరమైన ప్రదేశాలు ఏమీ లేవని, దీని దృష్టిలో పెట్టుకొని దశలవారీగా పట్టణంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, అలాగే ప్రధానంగా ఉన్న వీరమ్మ పార్క్‌లో అహ్లాదకరమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఒక వారం రోజుల్లో లోపు భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అడ్వర్డ్ ట్యాంక్ నందు కూడా బోటు షికారును ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాధరావు, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పారావు,బీవీ రాజు కళాశాల కోఆర్డినేటర్ ఎం.రమేష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మంతెన రాంప్రసాద్ రాజు,రెవిన్యూ శాఖ సిబ్బంది గ్రంధి రత్న కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

**– పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి : మంత్రి పార్థసారథి**



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** చాట్రాయి మండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, రామాలయం వద్ద రూ 20 లక్షలతో రెండు సిసి రోడ్డులు ప్రారంభోత్సవాలు, నరసింహారావు పాలెం రైతుసేవాకేంద్రంలో 19 మంది నిరుపేదలకు రూ7లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు అందజేసి, పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిట్టలవారి పాలెం గ్రామంలో చెరువును పరిశీలించి,చెరువు సమస్యలు పరిష్కరించి రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో పెండింగులో ఉన్న వివిధ రకాలు అభివృద్ధి కార్యక్రమాలను దశలు వారీగా పూర్తి చేస్తామన్నారు. నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిదర్శనమన్నారు. జరిగిన మేలును పదిమందికి చెప్పాలని, మానవత్వంతో పేద వర్గాలకు వైద్యఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.భద్రు నాయక్, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమినాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## 2,25,639 మందికి
## రూ.97.72 కోట్లు సామాజిక పింఛన్ల పంపిణీ



**భీమవరం,మేజర్ న్యూస్ :** సామాజిక పింఛన్లు వృద్ధులకు వితంతువులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.శనివారం భీమవరం పట్టణం 19వ వార్డు భీమేశ్వర స్వామి ఆలయం పక్క వీధిలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అభయ హస్తం, దివ్యాంగులు, కుష్టు వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, పెరాలసిస్ వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలు, వితంతువులు, నేత కార్మికులు 19వ వార్డులోని మొత్తం 246 మంది లబ్ధిదారులకు రూ.10.98 లక్షల నగదును పంపిణీ చేయడం జరిగింది. పింఛన్ల పంపిణీ సందర్భంలో జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల క్షేమ సమాచారాన్ని, ఆరోగ్య విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వాడరాదని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేడు 20 రకాల పెన్షన్లకు సంబంధించి 2,25,639 మంది లబ్ధిదారులకు రూ.97.72 కోట్లు పంపిణీని ప్రారంభించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందజేయాలని, ఏవిధమైన ఫిర్యాదులు లబ్ధిదారుల నుండి అందకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీఓ ఎం.శ్రీనివాస ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, వీఆర్వో జి.లక్ష్మి కుమారి, వెల్ఫేర్ సెక్రెటరీ మంతెన ఉమా, శానిటేషన్ సెక్రటరీ యు.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.